# అభ్యర్థులూ.. పారా హుషార్!

**విద్యార్థులు, ఉద్యోగార్థులు ఎంత అప్రమత్తంగా ఉంటున్నా.. వారి కోసం కాసుకుని కూర్చునే స్కామర్లు ఏదో ఒక విధంగా వల విసురుతూనే ఉన్నారు. తాజాగా వరంగల్‌లో కొందరు విద్యార్థులు ఇటువంటి సైబర్ మోసం బారిన పడటంతో ఈ అంశం మరోసారి తెరమీదకు వచ్చింది. మరి వీటి పట్ల అప్రమత్తంగా ఉండేది ఎలా?**

సైబర్ మోసగాళ్లు ఫేక్ ఉద్యోగాలు, నకిలీ వ్యాపార అవకాశాల పేరుచెప్పి బాధితుల నుంచి డబ్బు, విలువైన సమాచారం తస్కరిస్తున్నారు. ఇప్పటికే వందలమంది వీరి బారినపడ్డారు. ఇటువంటి మోసాల గురించి పూర్తిగా తెలుసుకోవడం ద్వారానే వీటి నుంచి తప్పించుకోగలం.

**ఎక్కువగా కనిపిస్తున్న మోసాలను పరిశీలిస్తే..**

### ఫేక్ జాబ్స్

సోషల్ మీడియా వేదికలను ఉపయోగించి మోసగాళ్లు విసిరే వల ఇది. యూట్యూబ్ టాస్కుల పేరుతో, పోస్టులకు కామెంట్లు పెట్టాలంటూ, ఒక చోట ఉన్న కంటెంట్‌ను మరోచోట పోస్ట్ చేయాలంటూ.. ఇలా వివిధ రకాలుగా ఉంటున్నాయివి. అవకాశాలు, సులభ ఆదాయ మార్గం, ఇంటి వద్ద నుంచే పని అంటూ ఆకర్షించే ఏ పోస్టునైనా అంత సులభంగా నమ్మేయకూడదు. నిజానికి అందరూ ఉపయోగించే నమ్మకమైన సైట్లలో కూడా అబద్ధపు ఉద్యోగ ప్రకటనలు ఉంటూ ఉంటాయి. దేనికైనా స్పందించే ముందు ఒకటికి రెండు సార్లు సరిచూసుకోవడం అవసరం.

### రీషిప్పింగ్

వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాల్లో ఇదొక పాపులర్ రకం. వారు పంపిన ప్యాకేజ్‌లను అందుకుని, వాటిని రీషిప్పింగ్ చేస్తే చాలు.. అదే ఉద్యోగమని నమ్మిస్తాయివి. ఇందులో పెద్దగా కష్టపడాల్సింది ఏముందిలే అనుకుంటూ కొందరు వీటిని ఎంచుకుంటూ ఉంటారు. కానీ ఆ ప్యాకేజీల్లో ఉన్న వస్తువులు దొంగిలించినవి, తస్కరించిన క్రెడిట్ కార్డుల ద్వారా కొనుగోలు చేసినవి అయి ఉంటాయి. అటువంటివాటిని ఒకచోట నుంచి మరొక చోటికి చేర్చడంలో భాగస్వాములం కావడం అంటే కోరి ఇబ్బందులను కొని తెచ్చుకున్నట్లే.

### మనీ మ్యూల్

కొంత డబ్బును మన ఖాతాలోకి జమచేసి దాన్ని వేరే ఖాతాలకు జమ చేయమనడం, గిఫ్ట్ కార్డుల రూపంలో ఇవ్వడం, నగదుగా అయినా అందజేయమని చెప్పడం.. ఇవన్నీ ఈ తరహా మోసాల కిందికి వస్తాయి. ఈ ప్రక్రియలో తాము మనీ లాండరింగ్‌లో ఉన్నామని తెలియకుండానే అభ్యర్థులు ఆ పనిని చేసేస్తుంటారు. కొన్నిసార్లు ఈ ప్రక్రియ మరింత క్లిష్టంగా తయారై అభ్యర్థులను నిస్సహాయ స్థితిలోకి నెట్టేస్తుంది.

### కెరియర్ కన్సల్టింగ్ స్కాములు

ఇవి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నవారికి ఎర వేసే మోసాలు. తమ వద్ద ఉద్యోగాలున్నాయని, అభ్యర్థి తాలూకా ప్రొఫైల్ తమకి బాగా నచ్చిందని, అయితే తమ వద్ద ఉన్న ఒకటి రెండు కోర్సులు చేస్తే కచ్చితంగా ఉద్యోగం ఇవ్వగలమని మోసకారులు నమ్మబలుకుతారు. ఆ స్కిల్స్‌లో వెనుకబడి ఉన్నారని అభ్యర్థులను నమ్మించి తమ వద్ద ఉన్న కోర్సులను కొనుగోలు చేసేలా ఒత్తిడి పెడతారు. ఉద్యోగాన్వేషణలో ఉన్న అభ్యర్థులు ఈ మాటలు నమ్మి డబ్బు కడితే కొన్ని రోజులు కోర్సు పేరుతో కాలయాపన చేసి తర్వాత మొహం చాటేస్తారు.

### ఫిషింగ్ స్కామ్స్

విద్యార్థులు, అభ్యర్థుల నుంచి ముఖ్యమైన సమాచారాన్ని తస్కరించడానికి పన్నే వల ఇది. ఫోన్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి నమ్మకమైన మాటల ద్వారా ఇలా చేస్తారు. తాము పెద్ద పెద్ద సంస్థల తరపున మాట్లాడుతున్నాం అని వాటి పేర్లు, కొన్ని వివరాలు చెప్పడం వల్ల అభ్యర్థులు సులభంగా నమ్మేస్తుంటారు. కొందరైతే మరో అడుగు ముందుకేసి 'మిమ్మల్ని ఉద్యోగానికి సెలెక్ట్ చేశాం, పర్సనల్ వివరాలు ఇవ్వండి' అంటూ ఆశ పుట్టించి అడుగుతుంటారు.

| చేయకూడనివి | చేయాల్సినవి |
|---|---|
| ✗ నమ్మశక్యం కాని ఉద్యోగ ఆఫర్లను ఒప్పుకోవడం | ✓ కష్టపడకుండా ఏదీ జరగదనే విజ్ఞతతో మెలగడం |
| ✗ అన్‌ప్రొఫెషనల్ ఈ-మెయిల్స్‌కు సమాధానం ఇవ్వడం | ✓ ఆ కంపెనీ ఏమిటో పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయడం |
| ✗ మెసేజ్‌లు, ఫోన్ ద్వారా చిన్నపాటి ఇంటర్వ్యూలకు అంగీకరించడం | ✓ నేరుగా కలిసేందుకు ప్రయత్నించడం |
| ✗ కంపెనీ తరపున ఎవ్వరినీ కలవకుండా బ్యాక్‌గ్రౌండ్ చెక్‌కి ఒప్పుకోవడం | ✓ వారిని వివిధ ప్రశ్నలు అడిగి చెప్పిన సమాధానాలు రాసుకోవడం |
| ✗ ముఖ్యమైన సమాచారం అందించడం | ✓ అప్రమత్తంగా ఉండటం |
| ✗ డబ్బులు అడిగితే ఇచ్చేయ్యడం | ✓ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయడం |

### జాగ్రత్త ఇలా..

ఇవ్వాళ్టి రోజుల్లో ఏది నిజమో ఏది అబద్ధమో తెలుసుకోవడం అంత సులభమేం కాదు.. అయితే కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా ఈ మోసకారుల చేతికి చిక్కకుండా చూసుకోవచ్చు.

- చూడటానికి మరీ బాగున్నట్లు కనిపించే ఆఫర్లు, నమ్మశక్యం కాని జీతభత్యాలు కనిపిస్తే అంత త్వరగా క్లిక్ చేసేయకుండా జాగ్రత్తపడాలి. సాధారణంగా ఆ ఉద్యోగాలకు ఎటువంటి రాబడి ఉంటుంది అనేది తెలుసుకునే ప్రయత్నం చేస్తే సులభంగా ఏది మోసమో, ఏది నిజమో తెలిసిపోతుంది.
- చాలామంది అభ్యర్థులు ఇంటర్వ్యూలు అంటే భయపడతారని స్కామర్లకు తెలుసు. అందుకే కొందరు ఇంటర్వ్యూ లేకుండా నేరుగా ఉద్యోగం అంటూ మభ్యపెడతారు. ఒక సర్వే ప్రకారం ఇటువంటివారు 80 శాతం వరకూ సోషల్ మీడియా, ఉద్యోగాన్వేషణ సైట్ల ద్వారానే అభ్యర్థులకు వల విసురుతున్నారట. మిగతా 20 శాతం మాత్రమే వారిని నేరుగా కాంటాక్ట్ చేస్తున్నారట. అందువల్ల ఆ విధంగా వచ్చే ఉద్యోగావకాశాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- జాబ్ ఆఫర్ల గురించి వచ్చే మెయిల్స్ అన్‌ప్రొఫెషనల్‌గా కనిపించినా.. అడ్రస్ లేకపోయినా, సందేహాస్పదంగా ఉన్నా, అనుమానించాల్సిందే.
- ఏదైనా సమాచారం అందజేసేటప్పుడు ఆలోచించి ఇవ్వాలి. వీలైనంత వరకూ అన్నీ ఆలోచించి కనీస వివరాలు మాత్రమే ఇవ్వాలి. సున్నితమైన సమాచారం ఇవ్వకుండా జాగ్రత్తపడాలి.
- ఏ కంపెనీ నుంచి ఆఫర్ వచ్చినట్లు కనిపించినా ముందుగా ఆ కంపెనీ గురించి పూర్తి వివరాలు తెలుసుకోవాలి.
- ఏ కారణంతోనైనా డబ్బు కట్టమని అడిగితే ఆలోచించాలి. నిజంగా ఉద్యోగం ఇచ్చేవారు ఎప్పుడూ డబ్బులు కట్టమని అడగరు.
- కొందరు మోసకారులు చిన్నపాటి వ్యాపార అవకాశం అంటూ కూడా నమ్మబలుకుతారు. ఇటువంటి వాటిపట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి.
- వీలైనంత వరకూ ముఖాముఖి ఇంటర్వ్యూలకు ప్రాధాన్యం ఇవ్వాలి. నేరుగా కలిసి ఇంటర్వ్యూ ఇచ్చేందుకు ప్రయత్నించాలి.
- ఏ కారణంతోనైనా వీటిలో ఇరుక్కున్నట్లు కనిపిస్తే ఎటువంటి సంశయాలూ లేకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలి. ఎంతగా కూరుకుపోయాం అనిపించినా సరే, వారి సాయంతో బయటపడవచ్చు.
- చివరగా.. సులభంగా డబ్బు సంపాదించే మార్గాలు అంటూ ఏవీ ఉండవు. కష్టపడితేనే ఏదైనా సాధ్యమనే విషయాన్ని గుర్తించాలి. ఉద్యోగం సంపాదించాలనే తొందరలో ఏది పడితే అది నమ్మి ఇబ్బందులు కొనితెచ్చుకోకూడదు.

## నోటిఫికేషన్స్

### ప్రభుత్వ ఉద్యోగాలు

#### విశాఖపట్నం జిల్లాలో అంగన్‌వాడీ ఖాళీలు

విశాఖపట్నం జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో 39 అంగన్‌వాడీ వర్కర్, అంగన్‌వాడీ హెల్పర్ ఖాళీల భర్తీకి మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆఫ్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.

1. **అంగన్‌వాడీ వర్కర్:** 02 పోస్టులు
2. **అంగన్‌వాడీ హెల్పర్:** 37 పోస్టులు

**ఐసీడీఎస్ ప్రాజెక్టు పేరు:** విశాఖపట్నం, భీమునిపట్నం, పెందుర్తి.
**వయసు:** 21 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.
**అర్హత:** 10వ తరగతి ఉత్తీర్ణత.
**వేతనం:** అంగన్‌వాడీ వర్కర్‌కు రూ.11500, అంగన్‌వాడీ హెల్పర్‌కు రూ.7000.
**దరఖాస్తు:** ఆఫ్‌లైన్ దరఖాస్తులను సంబంధిత విశాఖపట్నం జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అందజేయాలి.
**దరఖాస్తుకు చివరి తేదీ:** 15-02-2024.
**వెబ్‌సైట్:** https://visakhapatnam.ap.gov.in/

### వాక్-ఇన్స్

#### ఈఎస్ఐసీ, జమ్ములో స్పెషలిస్ట్‌లు

జమ్మూ కశ్మీర్‌లోని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) మోడల్ హాస్పిటల్- ఒప్పంద ప్రాతిపదికన 9 పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

◆ **సీనియర్ రెసిడెంట్:** 04 ◆ **స్పెషలిస్ట్ (ఫుల్ టైం/ పార్ట్ టైం):** 05
**విభాగాలు:** మెడిసిన్, క్యాజువాలిటీ, సర్జరీ, ఆయుర్వేదం, పాథాలజీ, చెస్ట్, డెర్మటాలజీ, రేడియాలజీ.
**అర్హత:** ఎంబీబీఎస్, పీజీ డిప్లొమా/ ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీతో పాటు పని అనుభవం. **వయసు:** సీనియర్ రెసిడెంట్‌కు 37 ఏళ్లు; స్పెషలిస్ట్‌కు 67 ఏళ్లు మించకూడదు. **ఇంటర్వ్యూ తేదీ:** 15-02-2024.
**వేదిక:** కాన్ఫరెన్స్ హాల్, ఈఎస్ఐసీ మోడల్ హాస్పిటల్, బారి బ్రాహ్మణ, జమ్మూ కశ్మీర్.
**వెబ్‌సైట్:** https://esic.gov.in/recruitments

#### కేంద్రీయ విద్యాలయలో టీచింగ్ స్టాఫ్

ఘట్‌కేసర్‌లోని పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయ- కింది టీచింగ్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు కోరుతోంది.
**పీజీటీ:** హిందీ, ఇంగ్లిష్, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, కంప్యూటర్ సైన్స్, కామర్స్, ఎకనామిక్స్.
**టీజీటీ:** హిందీ, ఇంగ్లిష్, సంస్కృతం, మ్యాథ్స్, సోషల్ సైన్స్, సైన్స్.
**పీఆర్‌టీ:** కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, స్పోర్ట్స్, కోచ్, అకడమిక్ కౌన్సెలర్, స్పెషల్ ఎడ్యుకేటర్.
**అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ, పీజీ, డీఈడీ, బీఈడీ, డిప్లొమా/ పీజీ డిప్లొమా.
**వాక్-ఇన్-ఇంటర్వ్యూ తేదీ:** 15-02-2024.
**వేదిక:** పీఎంశ్రీ కేవీ, ఎన్ఎఫ్‌సీ నగర్, ఘట్‌కేసర్.
**వెబ్‌సైట్:** https://ghatkesarnfc.kvs.ac.in/

### ప్రవేశాలు

#### ఎంఎన్ఎన్ఐటీ, అలహాబాద్‌లో ఎంబీఏ

మోతీలాల్ నెహ్రూ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అలహాబాద్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ 2024-25 విద్యా సంవత్సరానికి ఎంబీఏ ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
**ఎంబీఏ ప్రోగ్రామ్:** 77 సీట్లు
**అర్హత:** కనీసం 60% మార్కులతో ఏదైనా విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ. క్యాట్, జీమ్యాట్, సీమ్యాట్, ఏటీఎంఏ, ఎంఏటీ, గ్జాట్ స్కోరు.
**ఎంపిక:** విద్యార్హతలు, అకడమిక్/ ప్రవేశ పరీక్ష మార్కులు, పని అనుభవం, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ఆధారంగా.
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 11-06-2024.
**ఫలితాల ప్రకటన:** 16-07-2024.
**వెబ్‌సైట్:** https://academics.mnnit.ac.in/fresh_mba/index.php?val=elb

# ఐఐఎంలో ఇంటర్‌తో.. ఎంబీఏ, లా

**దేశంలో మేనేజ్‌మెంట్ విద్యకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లు ప్రసిద్ధ సంస్థలు. ఇప్పుడివి ఇంటర్మీడియట్ విద్యార్హతతోనూ ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సును అందిస్తున్నాయి. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ (ఐపీఎం), ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ లా (ఐపీఎల్) కోర్సుల్లో ప్రవేశానికి ఐఐఎం రోహ్‌తక్ ప్రకటన విడుదల చేసింది. ఇంటర్ ఉత్తీర్ణులు, ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సన్నద్ధమవుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష, ఇంటర్వ్యూలతో సీట్లు కేటాయిస్తారు.**

ఐఐఎం, ఇందౌర్ తొలిసారి ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సు ప్రారంభించింది. ఆ తర్వాత నుంచి మరికొన్ని ఐఐఎంలు ఈ విధానంలో చదువులు అందిస్తున్నాయి. 2019 నుంచి ఐఐఎం రోహ్‌తక్ ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ బాట పట్టింది. ఇంటర్ తర్వాత మేనేజ్‌మెంట్ విద్య చదవాలనుకున్నవారికి ఐపీఎం ఎంతో ప్రయోజనం. ఏడాదికి మూడు చొప్పున ఐదేళ్ల కోర్సులో 15 టర్మ్‌లు ఉంటాయి. ఒక్కో టర్మ్ 3 నెలలు. మొత్తం కోర్సులో రెండు భాగాలు. మొదటి భాగంలో ప్రాథమికాంశాలపై దృష్టి సారిస్తారు. రెండో భాగంటో మేనేజ్‌మెంట్ విద్యలో మెలకువలు అందిస్తారు. ప్రతి అకడమిక్ సంవత్సరం చివరలోనూ ఇంటర్నషిప్‌లు పూర్తిచేయాలి. కోర్సు పూర్తిచేసుకున్నవారికి ఐఐఎం రోహ్‌తక్ ఎంబీఏతో పాటు బీబీఏ డిగ్రీని ప్రదానం చేస్తుంది. మూడేళ్ల తర్వాత ఫైదొలిగినవారికి బీబీఏ పట్టా చేతికొస్తుంది. మొత్తం 165 సీట్లు ఉన్నాయి. ఐదేళ్లకూ కోర్సు ఫీజు సుమారు రూ.35 లక్షలు. బ్యాంకుల నుంచి రుణం పొందవచ్చు.

**పరీక్ష ఇలా...**

క్వాంటిటేటివ్ ఎబిలిటీ, లాజికల్ రీజనింగ్, వెర్బల్ ఎబిలిటీ ఒక్కో విభాగం నుంచి 40 ప్రశ్నలు వస్తాయి. ప్రతి విభాగాన్నీ 40 నిమిషాల్లో పూర్తిచేయాలి. మొత్తం పరీక్ష వ్యవధి రెండు గంటలు. అన్నీ ఆబ్జెక్టివ్ ప్రశ్నలే. సరైన సమాధానానికి 4 మార్కులు. తప్పు జవాబుకు ఒక మార్కు తగ్గిస్తారు.

**పర్సనల్ ఇంటర్వ్యూ**

ఆప్టిట్యూడ్ టెస్టులో అర్హత సాధించినవారికి ఇంటర్వ్యూ జూన్ రెండోవారంలో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా అకడమిక్స్, జనరల్ అవేర్‌నెస్, కమ్యూనికేషన్ స్కిల్స్ పరిశీలిస్తారు.

**వెయిటేజీ**

ఆప్టిట్యూడ్ టెస్టు స్కోరుకు 45 శాతం, పర్సనల్ ఇంటర్వ్యూ 15 శాతం, పాస్ట్ అకడమిక్స్ 40 (పదో తరగతికి 20, ఇంటర్మీడియట్‌కు 20) శాతం వెయిటేజీ ఉంటాయి. ఫలితాలు జులై మొదటి వారంలో వెలువడతాయి. ఆగస్టు మొదటి వారం నుంచి తరగతులు ప్రారంభిస్తారు.

**అర్హత:** పదోతరగతి, ఇంటర్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 55 శాతం తప్పనిసరి. వయసు జూన్ 30, 2024 నాటికి 20 ఏళ్లలోపు ఉండాలి.
**ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ:** ఏప్రిల్ 10
**పరీక్ష తేదీ:** మే 18
**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, విశాఖపట్నం
**వెబ్‌సైట్:** https://www.iimrohtak.ac.in/

**ఐపీఎల్**

ఐఐఎం రోహ్‌తక్ 2021 నుంచీ న్యాయవిద్యలోనూ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ లా (ఐపీఎల్) కోర్సునూ అందిస్తోంది. బీబీఏ- ఎల్ఎల్‌బీ ఇంటిగ్రేటెడ్ కోర్సు ఇది. 60 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన వారు, ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాస్తున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఐపీఎంకు వర్తించే అర్హత నిబంధనలే దీనికీ ఉన్నాయి. జూన్ 30, 2024 నాటికి వయసు 20 ఏళ్లకు మించరాదు.

క్లాట్‌లో చూపిన ప్రతిభతో సీట్లు భర్తీ చేస్తారు. అందువల్ల ఈ సంస్థలో చదవాలనుకునేవారు క్లాట్ స్కోరుతోనూ దరఖాస్తు చేసుకోవచ్చు. వీరికి ఏప్రిల్ 20 వరకు అవకాశం ఉంది. క్లాట్ రాయనివాళ్లు, అందులో మెరుగైన స్కోరు దక్కనివారు ఐపీఎం (ఐదేళ్ల ఎంబీఏ) పరీక్షతోనూ ఐపీఎల్‌లో చేరవచ్చు. ఆ పరీక్షలో ఉన్న అంశాలకు అదనంగా లీగల్ రీజనింగ్ విభాగంలో ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. ఇందులో 20 ప్రశ్నలు ఉంటాయి. వ్యవధి 20 నిమిషాలు. పరీక్షలో ప్రతిభ చూపినవారికి జూన్ రెండోవారంలో ఇంటర్వ్యూ నిర్వహించి, సీట్లు కేటాయిస్తారు. కోర్సు ఫీజు రూ.30.33 లక్షలు. ఐదేళ్ల చదువు విజయవంతంగా పూర్తిచేసుకున్నవారికి బీబీఏ-ఎల్ఎల్‌బీ డిగ్రీని ప్రదానం చేస్తారు.

# సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్‌లో పీజీ ఎక్కడ మేలు?

**బీబీఏ చేసి సప్లై చెయిన్ అనలిస్ట్‌గా పనిచేస్తున్నాను. ఉద్యోగావకాశాలు బాగుండాలంటే- సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్ పీజీ విదేశీ యూనివర్సిటీలో చేయాలా?** - బి.సునీత

■ బీబీఏ చేసి సప్లై చెయిన్ అనలిస్ట్‌గా పనిచేస్తున్నారు కాబట్టి, ఆ సబ్జెక్టులో పీజీ చేస్తే మంచి భవిష్యత్తు ఉంటుంది. మనదేశంతో పోలిస్తే విదేశాల్లో సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్‌ను అందించే విద్యాసంస్థలు ఎక్కువ. ఈ రంగంలో ఉద్యోగావకాశాలు కూడా విదేశాల్లోనే అధికం. కాకపోతే, విదేశాల్లో విద్యాభ్యాసానికి చాలా ఖర్చు అవుతుంది. ప్రస్తుతం విదేశాల్లో ఉద్యోగావకాశాలు తక్కువ కాబట్టి విదేశీ విద్య విషయంలో కొంత కాలం వేచివుండటం మంచిది. ఇక మనదేశంలో ఐఐఎం కోజికోడ్, ఐఐఎం తిరుచ్చి, ఐఐఎం ఉదయ్‌పుర్, ఐఐటీ రూర్కి, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, మణిపాల్ యూనివర్సిటీ, నిక్‌మార్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటీరియల్ మేనేజ్‌మెంట్ లాంటి విద్యాసంస్థలు సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్‌లో పీజీ/ పీజీ డిప్లొమా/ సర్టిఫికెట్ కోర్సులు అందిస్తున్నాయి. వీటితోపాటు చాలా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్‌లో వివిధ కోర్సులు అందిస్తున్నాయి. ఈ రంగంలో రాణించాలంటే ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు, కంప్యూటర్ పరిజ్ఞానం, ప్రాబ్లమ్ సాల్వింగ్/ డెసిషన్ మేకింగ్/ ట్రైం మేనేజ్‌మెంట్/ కమ్యూనికేషన్ మెలకువలు చాలా అవసరం. - ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్




**చదువు**

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి ఉద్యోగార్థులకూ, విద్యార్థులకూ ఎన్నో సందేహాలూ, ప్రశ్నలూ సహజం. వాటిని పోస్ట్ ద్వారా కానీ ఈ-మెయిల్ ద్వారా కానీ మాకు పంపండి. నిపుణులు Q&A కాలమ్‌లో సమాధానాలు ఇస్తారు.

**మా చిరునామా:**
చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ - 501 512
ఈ-మెయిల్: edc@eenadu.in

## తాజా ఇంటర్న్‌షిప్‌లు

### వర్క్ ఫ్రమ్ హోమ్

#### వీడియో ఎడిటింగ్/ మేకింగ్

1 సంస్థ: యాడ్జ్ ప్లగ్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ప్రీమియర్ ప్రో, ఫైనల్ కట్ ప్రో, వీడియో ఎడిటింగ్, మేకింగ్
internshala.com/i/bb9a07

2 సంస్థ: డిజీ బిజినెస్ బజార్
స్టైపెండ్: నెలకు రూ.5,000-12,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, ఫైనల్ కట్ ప్రో, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
internshala.com/i/ce005d

3 సంస్థ: గామాహౌస్ పబ్లిషింగ్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: వీడియో ఎడిటింగ్ నైపుణ్యం
internshala.com/i/86c585

#### కంటెంట్ రైటింగ్

సంస్థ: అసైన్‌మెంట్ వేల్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ రాయడం, రిపోర్ట్ రైటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/cbc46c

#### ఆన్‌లైన్ డ్రమ్ టీచింగ్

సంస్థ: వికల్ప్ ఇండియా ప్రై. లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.4,000-7,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: డ్రమ్ టెక్నిక్, మ్యూజిక్ థియరీ, రాక్ గ్రూవ్స్, ప్రాక్టీస్ మెథడ్స్ నైపుణ్యాలు
internshala.com/i/8dad63

#### లీడ్ జనరేషన్

సంస్థ: హెక్స్ వైర్‌లెస్ ప్రై. లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ నైపుణ్యం
internshala.com/i/63d034

#### కంటెంట్ డెవలప్‌మెంట్

సంస్థ: డెక్‌పూప్
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం
internshala.com/i/645dee

### హైదరాబాద్‌లో

#### సాయి కుమార్ సంస్థ

**1. హ్యూమన్ రిసోర్సెస్**

స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 12
అర్హతలు: రిక్రూట్‌మెంట్, ఎంప్లాయీ ఎంగేజ్‌మెంట్, హెచ్ఆర్ పాలసీస్, ఎంప్లాయీ రికార్డ్స్, ట్రెయినింగ్ ప్రోగ్రామ్స్, హెచ్ఆర్ ప్రాజెక్ట్స్, అడ్మిన్‌స్ట్రేటివ్ సపోర్ట్ నైపుణ్యాలు
internshala.com/i/0ee76a

**2. వీడియోగ్రఫీ**

స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 12
అర్హతలు: ఫొటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
internshala.com/i/714c70

**3. ఫుడ్ ప్రాసెసింగ్ ఇంజినీరింగ్**

స్టైపెండ్: నెలకు రూ.2,000-5,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 12
అర్హతలు: ఫుడ్ ప్యాకేజింగ్ ఇన్నోవేషన్, ఫుడ్ ఎక్విప్‌మెంట్ టెస్టింగ్, ప్రొడక్ట్ టెస్టింగ్ ఫర్ క్వాలిటీ, ప్రాబ్లమ్-సాల్వింగ్ ఇన్ ఫుడ్ ప్రాసెస్ నైపుణ్యాలు
internshala.com/i/df5235

#### మేనేజ్‌మెంట్, డైరెక్ట్ రిపోర్టింగ్ టు సీఈఓ

సంస్థ: అడమెట్ మోటార్స్ ప్రై. లిమిటెడ్
స్టైపెండ్: నెలకు రూ. 25,000-30,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 12
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-పవర్ పాయింట్, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్ నైపుణ్యాలు
internshala.com/i/737345

#### డిజిటల్ కంటెంట్ డెవలప్‌మెంట్

సంస్థ: రిజల్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 12
అర్హతలు: ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యం
internshala.com/i/222992

#### ప్రామ్ట్ ఇంజినీరింగ్

సంస్థ: డీప్ థాట్ ఎడ్యుటెక్ వెంచర్స్ ప్రై.లి.
స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 13
అర్హతలు: ప్రాబ్లమ్ సాల్వింగ్ విత్ చాట్ జీపీటీ, ప్రామ్ట్ క్వాలిటీ ఫైన్‌ట్యూనింగ్, జీపీటీ ఏపీఐ ఆటోమేషన్ నైపుణ్యాలు
internshala.com/i/2955bb

### విశాఖపట్నంలో

#### హ్యూమన్ రిసోర్సెస్

సంస్థ: టెక్‌సురా టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 12
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం
internshala.com/i/cb463e

#### మార్కెటింగ్

సంస్థ: స్కైలార్క్ ఓవర్‌సీస్ ఎడ్యుకేషన్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 12
అర్హతలు: మార్కెట్ అనాలిసిస్, మార్కెటింగ్
internshala.com/i/75c869